# ఇం'ధన'ం ఆదా చేద్దాం

- రోజు రోజుకు పెరుగుతున్న ఇంధన ధరలు
- పొదుపుగా వాడుకోవడం సముచితమంటున్న నిపుణులు
- నేడు జాతీయ ఇంధన పొదుపు దినోత్సవం

నీలగిరి, డిసెంబర్ 13 : బతుకు బండి సాఫీగా సాగాలంటే ఇంధన వనరుల తప్పనిసరి. ఇవి దేశ ఆర్థిక లావాదేవీల్లో ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయి. గ్యాస్, విద్యుత్ ఉత్పాదనకు కొంత మేరకు మార్గాలు ఉన్నప్పటికీ వాహనాలు ఉపయోగించే ఇంధనాల ఉత్పత్తికి ప్రత్యామ్నాయ మార్గాలు లేవు. కాబట్టి ప్రాధాన్యం ఉన్న విషయంలో పొదుపు మంత్రం పాటిస్తూ అవసరం మేరకు ఉపయోగించుకుంటేనే వాటిని భావి తరాలకు అందివ్వగలం. విద్యుత్, పెట్రోల్, గ్యాస్, కిరోసిన్ ఇంధనాలను ఒక్కసారి వాడితే తిరిగి సృష్టించలేం. కాబట్టి ఇంధన పొదుపుగా వినియోగించుకోవాలని నేడు జాతీయ ఇంధన పరిరక్షణ (పొదుపు) దినోత్సవం సందర్భంగా ఇంధనాన్ని ఎలా ఆదా చేయాలో చూద్దాం.

### విద్యుత్ పొదుపు..

- సాధారణ విద్యుత్ బల్బులు వినియోగించడానికి బదులు వాటి స్థానంలో సీఎల్ఎఫ్ బల్బులు వాడితే 80 శాతం విద్యుత్ ఆదా అవుతుంది.
- ఫ్రీజ్ ఉపయోగించేవారు దాని తలుపులు ఎక్కువ సేపు తెరిచి ఉంచరాదు. ఫ్రీజ్ నుంచి ఏ వస్తువులు బయటకు తీయాలో ముందే నిర్ణయించుకోవాలి.
- గ్రైండర్ ఉపయోగించేటప్పుడు నైలాన్ బల్బులు ఉపయోగించాలి. దాంతో మిషన్ మన్నిక చెదరదు. కరెంట్ వినియోగం తక్కువగా ఉంటుంది.
- ఏసీ వేసినప్పుడు తలుపులు, కిటికీలు మూసి ఉంచాలి. సీలింగ్ ఫ్యాన్ వేయాలి. దాంతో ఏసీకి ఉపయోగించే విద్యుత్‌లో 3 నుంచి 5 శాతం ఆదా అవుతుంది.
- మైక్రో ఓవెన్ లోపలి భాగాన్ని శుభ్రంగా ఉంచుకోవాలి. లేకపోతే అధికంగా విద్యుత్ ఖర్చు అవుతుంది.
- 40 వాట్స్ ట్యూబ్‌లైట్‌లో సంప్రదాయక ఎలక్ట్రోమ్యాగ్నటిక్ బిల్లాస్ట్ స్థానంలో ఎలక్ట్రానిక్ బిల్లాస్ట్ వాడాలి.

### వంట గ్యాస్ ఆదా ఇలా..



- గ్యాస్‌స్టౌవ్‌పై అవసరాన్ని బట్టి చిన్న బర్నల్‌తో తక్కువ మంటతో వంట చేయాలి.
- గ్యాస్ పొదుపు కోసం కాపర్ గిన్నెలు ఉపయోగించాలి
- బియ్యాన్ని, ఇతర గట్టి ఆహార పదార్థాలను వండడానికి ముందు నానబెట్టి వంట చేయాలి
- ఐఎస్ఐ గుర్తింపు ఉన్న గ్యాస్ పైపులను ఉపయోగించాలి
- స్టౌవ్ వెలిగించడానికి ముందే పదార్థాలను సిద్ధం చేసుకోవడం, చిన్న బర్నల్ వాడడంతో ఒక్కసారి 135 గ్రాముల గ్యాస్ ఆదా అవుతుంది.
- ప్రెషర్ కుక్కర్‌తో అన్నం వండితే 20 శాతం, మాంసం వండితే 40 శాతం గ్యాస్ ఆదా చేయవచ్చు.
- అవసరం కంటే రెట్టింపు నీటితో అన్నం వండితే 65 శాతం ఇంధనం వృథా అవుతుంది కాబట్టి బియ్యాన్ని బట్టే పాత్రలో నీరు పోయాలి.
- చిన్న బర్నర్‌పై వండితే 6 నుంచి 10 శాతం గ్యాస్ మిగులుతుంది.
- ఐఎస్ఐ గుర్తింపు కలిగిన స్టవ్ వాడితే 15 శాతం గ్యాస్ ఆదా అవుతుంది.

### పెట్రోలు, డీజిల్ పొదుపు ఇలా..



- బైక్‌లు ఉపయోగించేవారు ఇంజన్ ట్యూనింగ్‌ను ఎప్పటికప్పుడు చేయించాలి.
- టైర్లలో పీడనం తగ్గితే వినియోగం చాలా పెరుగుతుంది. 25 శాతం పీడనం తగ్గితే 10 శాతం ఇందనం వృథా అయ్యే అవకాశం ఉంది.
- కార్బొరేటర్‌ను క్రమం తప్పకుండా శుభ్రం చేయాలి.
- బైక్ వేగం 40 కి.మీ. వేగం ఉన్నట్లయితే పెట్రోల్ గరిష్ట స్థాయిలో ఆదా అవుతుంది. ఎప్పుడైనా ఏవరేజి స్పీడ్‌లో వెళ్లేందుకు ప్రయత్నించాలి.
- బైక్‌లకు ప్రతి 2 వేల కిలోమీటర్లకు ఒకసారి ఇంజిన్ ఆయిల్ మార్చాలి.
- ట్రాక్టర్, జీపు, కారు నిర్వహణ సరిగ్గా లేకపోతే 25 శాతం డీజిట్ వృథా అవుతుంది.ప్రతి సెకనుకు ఒక చుక్క డీజిల్ కారినా ఏడాదికి 2 వేల లీటర్ల డీజిల్ నష్టపోవాల్సి వస్తుంది.
- వాహనాలను నిలిపినప్పుడు ఇంజన్‌ను ఆపకపోతే గంటకు లీటర్‌కు పైగా డీజిల్ వృథా అవుతుంది.
- సరైన గేర్‌లో కాకుండా తప్పుడు గేర్‌లో వాహనం నడిపితే 30 శాతండీజిల్ వాడకం పెరుగుతుంది.

## వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి

- కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్

నీలగిరి, డిసెంబర్ 13. వచ్చే వేసవిలో జిల్లాలో తాగునీరు, విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో మిషన్ భగీరథ, విద్యుత్ శాఖ, గృహ నిర్మాణం, పంచాయతీ రాజ్ తదితర శాఖల వారీగా నిర్వహిస్తున్న అభివృద్ధి పనులపై సమీక్షించారు. ఈసందర్భంగా ఆయన మిషన్ భగీరథ ద్వారా ఎక్కడ నుంచి నీటి సరఫరా జరుగుతుంది, ఎలాంటి సమస్యలు ఉన్నవి అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో నీరు సరఫరా చేసే బోర్లు, గ్రామంలో ఓహెచ్ఎస్ఆర్‌కు సరఫరా, 595 ఫ్లోరైడ్ ప్రభావిత ఆవాస ప్రాంతాలతో సహా, ఎన్ని ఆవాస ప్రాంతాలకు శుద్ధి చేసిన నీటిని ఎన్ని రోజులు, ఎంత పరిమాణంలో సరఫరా జరుగుతుందో పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్ ద్వారా నివేదిక సమర్పించాలని డీపీఓను ఆదేశించారు. నీటి సరఫరాలో విద్యుత్ శాఖ సంబంధించి ఎలాంటి సమస్య ఉన్నా అదనపు ట్రాన్స్‌ఫార్మర్ లేదా సాంకేతిక సమస్య ఉన్నా వెంటనే పరిష్కరించాలని ట్రాన్స్‌కో ఎస్ఈని ఆదేశించారు. జిల్లాలో విద్యుత్ ఉత్పత్తి వినియోగం, డిమాండ్, వ్యవసాయ కనెక్షన్‌లు, విద్యుత్ సరఫరా విషయాలపై ఆరా తీశారు. గృహ నిర్మాణం డబుల్ బెడ్రూం నిర్మాణాల ప్రగతిపై గృహ నిర్మాణ పీడీని అడిగి తెలుసుకున్నారు. మున్సిపాలిటీలు, పంచాయతీలు విద్యుత్ బకాయిలు ఉంటే చెల్లించాలని సూచించారు. కిష్టరాంపల్లి రిజర్వాయర్ నిర్వాసితులకు ఆర్అండ్అర్ పనులు వేగంగా పూర్తి చేయాలని సంబంధిత ఇరిగేషన్, పంచాయతీ రాజ్ అధికారులను ఆదేశించారు. పంచాయతీ ఎన్నికల కోసం చేయాల్సిన ఏర్పాట్లుకు అన్ని చర్యలు తీసుకోవాలని జడ్పీ సీఈఓ, డీపీఓలను ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు పాటిల్ హేమంత్ కేశవ్, జె.శ్రీనివాస్, జడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్ రెడ్డి, డీపీఓ విష్ణువర్ధన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కందుకూరి వెంకటేశ్వర్లు, మిషన్ భగీరథ ఎస్ఈ. డి.వెంకటేశ్వర్లు, ట్రాన్స్‌కో ఎస్ఈ చంద్ర మోహన్, గృహ నిర్మాణ పీడీ రాజ్ కుమార్, పంచాయతీ రాజ్ ఎస్ఈ తిరుపతయ్య,పలు శాఖల ఈఈలు, డీఈలు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న అధికారులు

## కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి





సమావేశంలో మాట్లాడుతున్న పల్లా దేవేందర్‌రెడ్డి

రామగిరి, డిసెంబర్ 13 : కొత్త ప్రభుత్వం కార్మికులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. నల్లగొండలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ఏఐటీయూసీ జిల్లా ఆఫీస్ బేరార్స్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో చేర్చిన విధంగా అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర చట్టం రూపొందించాలని కోరారు. అలాగే కనీస వేతన చట్టాలు సక్రమంగా అమలు చేయాలన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో ఆటో డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారిని ఆదుకోవాలన్నారు. సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షుడు నూనె రామస్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాయకులు ఎండీ సయ్యద్, కేఎస్ రెడ్డి, దోటి వెంకన్న, దొనకొండ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.





సమావేశంలో మాట్లాడుతున్న ఇందూరు సాగర్

### మోదీ ప్రభుత్వ విధానాలపై యువత ఉద్యమించాలి : పీవైఎల్

నకిరేకల్, డిసెంబర్ 13 : మోదీ ప్రభుత్వ ఫాసిస్ట్ విధానాలపై యువత ఉద్యమించాలని పీవైఎల్ రాష్ట్ర అధ్యక్షుడు ఇందూరు సాగర్ పిలుపునిచ్చారు. స్థానిక యానాల మల్లారెడ్డి స్మారక భవనంలో బుధవారం నిర్వహించిన పీవైఎల్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. మోదీ ప్రభుత్వం ఫాసిస్ట్ చర్యలతో ప్రజాస్వామిక దళిత, బహుజన, మైనార్టీలపై నిర్బంధాన్ని తీవ్రతరం చేసిందన్నారు. ఆర్ఎస్ఎస్ రహస్య ఎజెండాను బహిరంగంగానే అమలు చేస్తుందన్నారు. భారత రాజ్యాంగం స్థానంలో మనుధర్మ శాస్త్రాన్ని తేవడానికి శతవిధాల ప్రయత్నం చేస్తున్నదని ఆరోపించారు. కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం(పీవైఎల్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు వనమాల సత్యం, గొర్రెపాటి రమేశ్, సహాయ కార్యదర్శిలు పర్షిక రవి, బేజాడి కుమార్, కోశాధికారి ధరావత్ రవి, రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచాలి

- బీసీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయ్‌గౌడ్

మునుగోడు, డిసెంబర్ 13 : త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు 23 నుంచి 42శాతం పెంచిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పానుగంటి విజయ్‌కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాటాడారు.
కాంగ్రెస్ అధికారంలోకి వస్తే బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతామని బీసీ డిక్లరేషన్‌లో పొందుపరిచారు కాబట్టి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు.

## రైతు భరోసాకు దరఖాస్తులు: ఏఓ మల్లేశ్

నకిరేకల్, డిసెంబర్ 13 : మండలంలోని రైతులందరూ రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోవాలని నకిరేకల్ ఏఓ మల్లేశ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆధార్ కార్డు, పట్టాదారు పాస్‌బుక్, బ్యాంకు అకౌంట్ జిరాక్స్‌లు రైతు భరోసా దరఖాస్తు ఫారంతో దగ్గరలో ఉన్న వ్యవసాయ విస్తరణ అధికారి లేదా మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.


**M.J.R. COLLEGE OF EDUCATION (B.Ed.)**
Recognized by NCTE Affiliated to Mahatma Gandhi University Permitted By Govt T.S.
Vill& Mandal : Marriguda, Nalgonda-508245-T.S.
Applications are invited for the 25% "B" Category B.Ed. Management Seats from the eligible candidates with or without Ed-CET 2023

| Mathematics | Physical Sciences & Biological Sciences | Social Sciences & English |
|---|---|---|
| 06 | 08 | 11 |

the applications should reach to the college office on or before 19-12-2023. Contact Cell No.**9440929903**
**Sd/- Correspondent**

**SRI AUROBINDO COLLEGE OF EDUCATION (B.Ed.)**
Recognized by NCTE, Bangalore Permitted By The Govt of T.S. Affiliated to MG University
Yellareddy Gudem,Cheruvugattu (Vill), Narkatpally(M), Nalgonda-508254-T.S.
Applications are invited for the 25% "B" Category B.Ed. Management Seats from the eligible candidates with or without Ed-CET 2023

| Mathematics | Physical Sciences & Biological Sciences | Social Sciences & English |
|---|---|---|
| 06 | 08 | 11 |

the applications should reach to the college office on or before 19-12-2023. Contact Cell No. **9948419971, Email:thatis1969@gmail.com**
**Sd/- PRINCIPAL**



దేవాదాయ - ధర్మాదాయ శాఖ
**శ్రీ యల్లమ్మ అమ్మవారి దేవస్థానము**
గ్రా॥ దర్వేశిపురం (పర్వతగిరి), మం॥కనగల్, జి॥నల్లగొండ.

**టెండర్ కం-బహిరంగ వేలము ప్రకటన** తేది:11.12.2023

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా పై దేవస్థానము వద్ద తేది:19-12-2023 మంగళవారం రోజున మ॥గం.1-00లకు నుండి ఈ క్రింద పేర్కొనబడిన వేలములు 2023-2024 సం॥నకు దేవాదాయ ప్రాంగణంలో వేలము నిర్వహించబడును. ఆసక్తిగల వారు పాటలో పాల్గొనవలసిందిగా కోరడమైనది.

ఇట్టి వేలమునకు సంబంధించిన షరతులు కార్యాలయములో తెలుసుకొనగలరు. లేదా వేలమునకు ముందు చదివి వినిపించబడును. ఆసక్తి గల వారు తేది:19-12-2023, మంగళవారం రోజున మ॥గం. 1-00లోపు సదరు దేవస్థానము వద్ద ఏర్పాటు చేసిన టెండరు బాక్స్‌లో షీల్డు టెండర్‌లతోపాటు డి.డి. జతపరిచి వేయవలయును. మొదట బహిరంగ వేలం నిర్వహించబడును. తదనంతరం సీల్డు టెండరు తెరవబడును. సరియైన ధర రానిచో టెండరు రద్దు పరిచి మరల టెండరు నిర్ణయించబడును.

| క్ర.సం | వేలము వివరములు | కాల పరిమితి 1 సం॥ | డిపాజిట్ డబ్బు | టెండర్ షెడ్యూల్ ధర | రిమార్కు |
|---|---|---|---|---|---|
| 1 | కొబ్బరికాయలు అమ్ముకొను హక్కు | తేది:20-12-2023 నుండి తేది:19-12-2024 వరకు | 10,00,000-00 | 2000-00 | ఏదేని జాతీయ బ్యాంకులో APGVB నల్లగొండ, రామగిరి బ్రాంచు నందు చెల్లుబాటు అవునట్లు డి.డి తీయవలెను. |
| 2 | చీరలు, వడిబియ్యం | తేది:20-12-2023 నుండి తేది:19-12-2024 వరకు | 50,000-00 | 1000-00 | |
| 3 | పూలు, పండ్లు అమ్ముకొను హక్కు | తేది:01-01-2024 నుండి తేది:31-12-2024 వరకు | 2,00,000-00 | 1000-00 | |

నోటు: డిపాజిట్ డి.డిలు మాత్రమే స్వీకరించబడును. డి.డిలు E.O. Sri Yellamma Temple, Dharveshipuram పేరుమీద తీయవలెను.

**అల్లుబెల్లి నర్సింహ్మారెడ్డి**
చైర్మన్ మరియు ధర్మకర్తల మడలి
సెల్:9963729532

**జిల్లేపల్లి జయరామయ్య**
కార్యనిర్వహణాధికారి
సెల్: 9951999438, 9182701028

వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు: **9000010884, 8008088307**